# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ బుధవారం, 06 - నవంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 92 పేజీలు 08 వెల : 6/-




## కులగణనపై తెలంగాణే రోల్ మోడల్

- కుల వివక్ష, అసమానతను
- ఎదుర్కొంటున్నవారి అభివృద్ధికి సాధనం
- ఈ వివరాలతో రాబోయే తరాల భవిష్యత్తుకు, పాలనా విధానానికి రూపకల్పన చేస్తాం
- దేశంలో తీవ్ర స్థాయిలో కుల వివక్ష ఉంది
- అనేక మంది జీవితాలను నాశనం చేస్తోంది
- దీనిపై సవాల్‌కు మోదీ ముందుకు రావట్లేదేం?
- కులగణనపై సంప్రదింపుల సదస్సులో రాహుల్
- బీసీలకు న్యాయమైన రిజర్వేషన్లు అందిస్తాం
- కులగణన మా ప్రభుత్వ బాధ్యత : సీఎం రేవంత్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కులవివక్ష పోతేనే భారతదేశం ఆర్థికంగా శక్తివంతమవుతుందని ఏఐసీసీ అగ్రనేత, పార్లమెంటులో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ అభిప్రాయపడ్డారు. దేశ ఆర్థిక ఎదుగుదలకు అంటరానితనమే పెద్ద ఆటంకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రంగాల్లోనూ కులవ్యవస్థ పాతుకుపోయిందనీ, దానికి న్యాయ, ఆర్థిక, రాజకీయ వ్యవస్థలు కూడా అతీతం కాదని స్పష్టం చేశారు. ఈ నిజాలు తెలిసినా ప్రధాని మోడీ బయటకు రానివ్వకుండా దాచిపెడుతున్నారని విమర్శించారు. అసమానతల భారతంలో ప్రజలు ఎలా సంతోషంగా ఉంటారని ప్రశ్నించారు. కులగణనతో ఎవరి వద్ద ఎంత ఆస్తి ఉందో తెలుతుందనీ, ఆ సంపద అందరికీ సమానంగా పంపిణీ జరగాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టనున్న కులగణన కార్యక్రమం దేశానికే రోల్ మోడల్ కాబోతున్నదని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జాతీయస్థాయిలో కులగణన చేపడతామని హామీ ఇచ్చారు. మంగళవారం హైదరాబాద్ బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ కేంద్రంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కులగణన సదస్సులో రాహుల్‌గాంధీ మాట్లాడారు. అంతకు ముందు మేధావులు, ప్రజాసంఘాల ప్రతినిధులతో ఆయన ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. 250 మంది ప్రతినిధులు పాల్గొన్న సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని ఈ కులవ్యవస్థ ఇండియాలోనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కుల వివక్ష వల్ల ఎంత ఇబ్బంది ఉంటుందో అర్థం చేసుకోగలనని చెప్పారు. దేశం ఆర్థికంగా ఎదగాలంటే దాన్ని నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశంలో కులవ్యవస్థ చాలా బలంగా ఉందని అన్నారు. అగ్రకులాలకు ఎప్పుడూ కుల వ్యవస్థ అనేది కనిపించదని చెప్పారు. కుల వ్యవస్థ కొంత మంది ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల యువత సైతం ముందుకు వెళ్లలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. 'దేశంలో కుల వ్యవస్థ, కుల వివక్ష ఉందని అంగీకరిద్దాం. నేను దేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నానని ఆరోపణలు చేస్తున్నారు. దేశం గురించి నిజం చెబితే దేశాన్ని విభజించడమా?' అని ప్రశ్నించారు. కులగణన ద్వారా దళితులు, ఓబీసీలు, ఆదివాసీలు, మహిళల సంఖ్యపై స్పష్టత వస్తుందన్నారు. కులవివక్ష, అంటరానితనం, అసమానతల వల్ల భారతదేశం వెనకబడిపోతున్నదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కులగణన ద్వారా ఎవరి దగ్గర ఎన్ని ఆర్థిక వనరులున్నాయో తెలుసుకుందామని చెప్పారు. కులగణన చేస్తామని పార్లమెంట్‌లో స్పష్టంగా చెప్పానని గుర్తు చేశారు. కులగణన తర్వాత రిజర్వేషన్ల 50శాతం పరిమితిని తీసేస్తామని స్పష్టం చేశారు. కులగణనలో ఏ ప్రశ్నలు అడగాలనేది అధికారులు నిర్ణయించ కూడదని సూచించారు. ప్రజలే నిర్ణయించాలని చెప్పారు. కులవివక్ష, కులవ్యవస్థ ఉన్నప్పుడు అసమానతలు కూడా ఎక్కువగా ఉంటాయన్నారు. కులగణన ద్వారా అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కులాల వారీగా జనాభా లెక్కిస్తే తరాలుగా నష్టపోతున్న వారికి తగిన ప్రాతినిధ్యం దొరుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కులగణన చేసే క్రమంలో కొన్ని పొరపాట్లు జరగవచ్చుననీ, వాటిని పరిష్కరించుకుందామన్నారు.

## మహిళపై గ్యాంగ్‌రేప్



- హైదరాబాద్‌లోని మధురానగర్‌లో ఘటన
- పోలీసుల అదుపులో ఒకరు..
- పరారీలో మరో ఇద్దరు నిందితులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మహిళపై సా మూహిక అత్యాచారం జరిగిన సంఘటన మ ధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం, గోరఖ్‌పూర్‌కు చెందిన రఫీక్, చోటు, చందూ అనే యువకులు నగరంలోని మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కార్మికనగర్‌లోని, ఓంనగర్ లో ఉంటూ పెయింటింగ్ పని చేస్తున్నారు. హౌస్ కీపింగ్ పనిచేసే మహిళ (50) రోజు సాయంత్రం హైటెక్ సిటీ క్రాస్ రోడ్డు వద్ద బస్ కోసం వేచి చూసేది. నిందితులు రోజు ఇంటికి వస్తుండగా మహిళను గమనించే వారు. యువకులు సోమవారం కొండాపూర్ ఏరియాలో పనికోసం వెళ్లారు. ఉద యం పనికోసం వెళ్లిన మహిళ తిరిగి ఇంటికి వచ్చేందుకు బస్‌స్టాండ్‌లో బస్సు కోసం వేచిచూస్తోంది. ఎప్పటి నుంచో ఆమెపై మిగతా 6లో..

## వరంగల్ మాస్టర్ ప్లాన్ రెడీ

**యుద్ధప్రాతిపదికన ఎయిర్ పోర్ట్ పనులు**

**2050 నాటి జనాభా దృష్ట్యా ప్రణాళికలు : వరంగల్ అభివృద్ధి విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి పొంగులేటి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వరంగల్ సిటీ మాస్టర్ ప్లాన్ సిద్ధమైందని ఆ జిల్లా ఇంచార్జి మంత్రి, రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాలశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. 2050 నాటికి ఈ నగరం జనాభాను దృష్టిలో ఉంచుకొని మాస్టర్ ప్లాన్ తుది దశకు చేరుకుందని త్వరలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మాస్టర్ ప్లాన్‌కు రూపకల్పన చేశామన్నారు. స్వల్ప మార్పులతో త్వరలో దీనికి చట్టబద్ధత కల్పిస్తామన్నారు. మంగళవారంనాడిక్కడి మంత్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి మిగతా 6లో..



## వరి దిగుబడిలో నయా రికార్డు



- 150లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకోనున్న దిగుబడి
- 10 నెలల్లో 11,537.40కోట్ల రుణభారం మాఫీ
- ధాన్యం కొనుగోలులో అప్రమత్తంగా ఉండాలి
- రైస్‌మిల్లర్లు సహకరించాలి పార్టీ నేతలతో జరిగిన
- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :


వరి దిగుబడిలో తెలంగాణ రికార్డు సృష్టిస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. యావత్ భారత దేశంలోనే రికార్డ్ స్థాయిలో ధా న్యం దిగుబడి వచ్చిన సందర్భం ముందెన్నడూ లే దని ఆయన స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోళ్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. మంగళవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సహచర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,పొన్నం ప్రభాకర్‌లతో పాటు లోకసభ, శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులతో మం త్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరా వు రావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర పౌర సరఫరాల ముఖ్య కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 150 లక్షల ధాన్యం దిగుబడి ఉండవచ్చని ప్రభుత్వం అంచనా వేస్తుందన్నారు. 60.80 లక్షల ఎకరాల్లో ప్రభుత్వం మిగతా 6లో..

## అమెరికా అధ్యక్షులు ఎవరు?

**కమల వర్సెస్ ట్రంప్..**

**కొనసాగుతోన్న ఓటింగ్**

**ఆలస్యం కానున్న ఎన్నికల ఫలితాలు**



**వాషింగ్టన్:** అమెరికా ఎన్నికలు ముగిశాయి. ఇక అధ్యక్షుడు ఎవరనే ఉత్కంఠ మొదలైంది. డొనాల్డ్ ట్రంప్, కమలా హారిస్ మధ్య హోరాహోరీ పోటీ ఉన్నట్టు సర్వేలు చెబుతున్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికతో పాటు సెనేట్‌లో 34 సీట్లు, ప్రతినిధుల సభలో 435 సీట్లు ఉన్నాయి. ఇందులో 270 సీట్లు సాదిస్తే వారు అధ్యక్ష పీఠాన్ని అందుకున్నట్టే. అయితే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజేత పేరును కొన్నిసార్లు ఎన్నికలు జరిగిన రోజు రాత్రికి లేదంటే మరుసటి రోజు ఉదయానికే ప్రకటించేవారు. కానీ ఈసారి తీవ్ర పోటీ కారణంగా ఎవరు గెలిచారో తెలుసుకోడానికి మీడియా సంస్థలు ఎక్కువ సమయం ఎదురుచూడాల్సి ఉంటుంది. దేశవ్యాపితంగా అభ్యర్థికి లభించిన పాపులర్ ఓట్లను బట్టి విజేతను నిర్ణయించరు. ఎలక్టొరల్ కాలేజీలో 270 ఎలక్టొరర్ల ఓట్లు లభించినవారే విజేత అవుతారు. కొత్త ఎలక్టొరల్ కాలేజిలో ఎలక్టొరర్లు డిసెంబరు 17న ఆయా రాష్ట్ర కేంద్రాల్లో నిర్వహించే ఓటింగ్‌లో పాల్గొనడం ద్వారా అధ్యక్షుణ్ణి ఎన్నుకుంటారు. జనవరి 6న కొత్త కాంగ్రెస్ సమావేశమై ఎలక్టొరల్ కాలేజీలో ఓట్లను పరిశీలించి అధ్యక్ష ఎన్నికను ధ్రువీకరిస్తుంది. జనవరి 20 అమెరికా నూతన అధ్యక్షుడు ప్రమాణస్వీకారం చేస్తారు..ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ డెమొక్రాట్ అభ్యర్థిగా, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రిపబ్లికన్ అభ్యర్థిగా అధ్యక్షపదవి కోసం కొన్ని వారాల నుంచి పోటాపోటీగా తలపడుతున్నారు. తక్కువ మెజార్టీతో విజయం నమోదైతే రీకౌంటింగ్ జరగాల్సిన పరిస్థితులుంటాయి. కీలక స్వింగ్ రాష్ట్రమైన పెన్సిల్వేనియా విషయానికొస్తే గెలిచిన వారికి, ఓడిన వారికి మధ్య అర పాయింట్ శాతం తేడా వస్తే రాష్ట్రవ్యాప్తంగా రీకౌంటింగ్ జరపాల్సివస్తుంది. న్యాయపరమైన సవాళ్లు తలెత్తే అవకాశమూ ఉంది. ఇప్పటికే ఎన్నికలకు సంబంధించి వందకుపైగా న్యాయ పరమైన పిటిషన్లు దాఖలయ్యాయి. ఓటర్ల అర్హత, రిపబ్లికన్ల ఓటర్ల నమోదు కార్యక్రమం సహా అనేక అంశాలపై ఈ పిటిషన్లు దాఖలయ్యాయి. పోలింగ్ కేంద్రాల్లో తలెత్తే ఇబ్బందులు సహా ఇతర ఎన్నికల సంబంధమైన సమస్యలూ ఫలితాల జాప్యానికి ఆస్కారమివ్వొచ్చు. అదే సమయంలో మిషిగన్ వంటి కీలక రాష్ట్రంతో పాటు ఇంకొన్ని ప్రాంతాల్లో ఓట్ల లెక్కింపు వేగంగా జరిగే అవకాశముంది. కరోనా కారణంగా గత ఎన్నికల్లో మెయిల్ ద్వారా ఓటువేసే అవకాశం కల్పించారు. అయితే కిందటి ఎన్నికలతో పోలిస్తే ఈసారి మెయిల్ ద్వారా ఓట్లు వేసేవారి సంఖ్య చాలా తక్కువగా ఉంది. కిందటిసారి అమెరికా అధ్యక్ష ఎన్నికలు 2020లో మంగళవారం నవంబరు 3న జరిగాయి. కానీ శనివారం నవంబరు 7వతేదీ ఉదయం పెన్సిల్వేనియా ఫలితాలపై స్పష్టత వచ్చేవరకు అమెరికా టీవీ నెట్‌వర్క్ జో బైడెన్‌ను విజేతగా ప్రకటించలేదు. అంతకుముందు జరిగిన ఎన్నికల్లో ఫలితాల కోసం

## ఫుట్ పాత్‌లపై అక్రమ నిర్మాణాలను తొలగించాలి



- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త
- ట్రాఫిక్ నియంత్రణపై ఉన్నత అధికారులతో సమీక్షా నిర్వహించిన ఎమ్మెల్యే
- చెత్త సేకరణలో మున్సిపల్ నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదు

4లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
06-11-2024


## ప్రణాళిక ప్రకారం చదవండి



### నిజామాబాద్ రూరల్ ఎంఈఓ సేవ్లా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సమయపాలన, ప్రణాళిక బద్ధమైన చదువు పదవ తరగతి విద్యార్థులను విజయపథంలో నడిపిస్తాయని నిజామాబాద్ రూరల్ మండల విద్యాశాఖ అధికారి సేవ్లా అన్నారు. మంగళవారం ఆయన సారంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు, పదవ తరగతి సాయంకాలం ప్రత్యేక తరగతుల నిర్వహణ తదితర అంశాల గురించి హెడ్మాస్టర్ లలిత, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థి జీవితంలో చాలా కీలకమైనదని, ఇక్కడ వచ్చిన ఫలితం జీవితంలోని ప్రతి పరీక్షలో ప్రతిఫలిస్తుందని ఆయన వివరించారు. మనిషిలోని న్యూనతా భావాన్ని తొలగించి ఉదాత్తమైన జీవితాన్ని అందించేది కేవలం చదువు మాత్రమేనని ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ చదువుకోవాలని తెలిపారు. సందేహాలను వచ్చిన వెంటనే నివృతి చేసుకోవాలని, టీవీ, ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం ఆయన సారంగాపూర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లలిత, ఉపాధ్యాయులు సత్యనారాయణ, రాధాకృష్ణ , గోపాల్, జావిద్, విద్యాసాగర్, గంగాధర్, దేవేందర్, లలితా, శ్రీలత, సుజాత, స్వరూప, అనిత, కృష్ణంరాజు, సిఆర్పి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# నగదు రహిత వైద్యాన్ని అందరికీ అందించాలి

### పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నగదు రహిత వైద్యాన్ని అందరికీ అందించాలని డిమాండ్ చేస్తూ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. అన్ని కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రులలో పెన్షనర్లకు ఉద్యోగులకు అనుమతించాలని, పెండింగ్ లో ఉన్న డి ఏ లను తక్షణమే విడుదల చేయాలని, కమిటేషన్ 12 సంవత్సరాలకు కుదించాలని, తదితర పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ పాత కలెక్టరేట్ వద్ద ధర్నా చౌక్ లో ధర్నాను నిర్వహించారు. నిజామాబాద్ అధ్యక్షుడు శిర్ప హనుమాన్లు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్ రావు ప్రారంభించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు పెండింగ్ లో ఉన్న నాలుగు డి ఏ లను విడుదల చేయాలని, పే రివిజన్ కమిషన్ ను 40% ఫిట్మెంట్ తో వెంటనే అమలు చేయాలని, లక్షలాది రూపాయల మెడికల్ బిల్లులు ఈ కుబేర్ లో మూలుగుతున్నాయని, సంవత్సరాల తరబడి ప్రభుత్వానికి, సమాజానికి, ప్రజలకు, సేవలు అందించిన రిటైర్డ్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వ వైఖరి మారాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మదన్ మోహన్, కోశాధికారి ఈవీఎల్ నారాయణ, జిల్లా నాయకులు ప్రసాద్ రావు, లావు వీరయ్య, లక్ష్మీనారాయణ, బన్సీలాల్, రాధా కిషన్, వి. వెంకటరావు, కృష్ణారావు, జ్ఞానేశ్వర్, హమీద్, తదితరులు ధర్నాలో ప్రసంగించారు. ఆ తర్వాత నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వెల్నెస్ సెంటర్‌కు అదనపు సౌకర్యాలు కల్పించాలని, వెల్నెస్ సెంటర్ పటిష్టపరిచేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలి



### కార్మికులపై అధికారుల వేధింపులను అరికట్టాలని డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలని, కార్మికులపై అధికారుల వేధింపులను అరికట్టాలని మరియు ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మున్సిపల్ కమీషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో 13 కార్పొరేషన్లలో 128 మున్సిపాలిటీలలో సుమారు 60 వేల మంది కార్మికులు శానిటేషన్ మరియు ఇతర పనులు చేస్తున్నారన్నారు. వారికి పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు నెలకు రూ.21000, ఇతర అలివేన్సులు 5 వేలు మొత్తం కలిపి 26,000/- చెల్లిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ జీహెచ్ఎంసీలో నెలకు 19వేలు ఇస్తూ, రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీలలో కేవలం 15,600/- మాత్రమే చెల్లిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులను సత్కరిస్తూ, శాలువాలు కప్పి పొగడ్తల్లో ముంచెత్తారే తప్ప, జీతాలు పెంచలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మున్సిపల్ కార్మికులకు నెలకు 26 వేల రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులపై అధికారులు తరచూ వేధింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల దగ్గర వసూళ్లకు పాల్పడుతూ ఉండడం సిగ్గుచేటన్నారు. కార్మికులపై అధికారుల వేధింపులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ ఉద్యోగులకు ఇస్తున్న యూనిఫామ్, బట్టలు చెప్పులు, నూనెలు ఇతర రక్షణ పరికరాలు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు కూడా అందివాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, ఎన్.ఎం.ఆర్ కార్మికులకు పేస్కేల్ అమలు చేయాలని, ఇందిరమ్మ, రాజీవ్ గృహకల్ప ఇళ్ల కేటాయింపులో మున్సిపల్ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పై డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కే. శివకుమార్, నాగరాజు, శంకరయ్య, కిరణ్, గంగాధర్, శాంతి కుమార్, సైదులు, లక్ష్మి, రజిని, రవికుమార్, నరేష్ నవీన్, వెంకటి లక్ష్మి సుశీల మమత, రమేష్, ప్రశాంత్, లక్ష్మి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై సాంస్కృతిక కళాకారుల అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



పరిసరాల పరిశుభ్రతపై తెలంగాణా సంస్కృతిక కళాకారులు, అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, మాక్లూర్ కేంద్రంలో, తెలంగాణా సంస్కృతికసారథి కాళాకారులు, పరిసరాల శుభ్రతపై, సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. చలికాలంలో వ్యాపించే వ్యాధుల గురించి, తీసుకోవలసిన జాగ్రతల గురించి, పాటలరూపంలో ప్రజలకు అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా సంస్కృతిక సారధి నిజామాబాద్ జిల్లా కళాకారులు, సతీష్, రాంపూర్ సాయి, క్రాంతికుమార్, సాయి లావోలా, రాజు, రాజేందర్, నర్సయ్య, రవినాయక్, మనోజ, మీనా, సమిత, రషీద్, పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో ఇంటింటి సర్వేకు సిద్ధం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల పరిధిలో ఈనెల 6నుంచి సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం కానుంది. ఈమేరకు అధికారులు సర్వేకు సిద్ధమయ్యారు. మండలంలో 9976 ఇళ్లు ఉండగా 40,900 మంది జనాభా నివసిస్తున్నారు. ఈ ప్రాంతంలో సర్వే చేసేందుకు మొత్తం 8మంది సూపర్‌వైజర్లను కేటాయించారు. 78 మంది ఎన్యుమరేటర్లు ఇంటింటికీ తిరిగి క్షేత్ర స్థాయిలో సర్వే చేసి కూడిన కులం, మతం,ఆదాయం,సామాజిక స్థితి గతులను నమోదు చేస్తారు.

## యువకుని అదృశ్యం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



మండలంలోని జైతాపూర్ గ్రామానికి చెందిన ఓ యువకుడు సోమవారం నుండి కనబడడం లేదని ఎస్సైవంశీకృష్ణ రెడ్డి తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి...ఎడపల్లి మండలంలోని జైతాపూర్ గ్రామానికి చెందిన కంటె సత్యసాయి (19)అనే యువకుడు ఈనెల 4న సాయంత్రం బయటకు వెళ్లిన యువకుడు తిరిగి రాకపోవడంతో బంధువుల ఇళ్లలో వాకబు చేసినా వివరాలు లభించకపోవడంతో యువకుని తండ్రి కంటె వెంకటేశ్వర్ రావు మంగళవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. యువకుడు నిజామాబాద్ లోని ఓ ప్రైవేటు కాలేజీలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడని యువకుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. అయితే తన కొడుకు కనబడకపోవడంతో బెంగతో యువకుని తల్లి ఆసుపత్రి పాలయిందని యువకుని తండ్రి తెలిపారు.

## శాస్త్రీయ విద్యా సాధనకై పోరాడండి


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



శాస్త్రీయ విద్య సమ సమాజ స్థాపనకై, ఆధిపత్య, అనువాద మరియు విద్యా కాషాయకరణను వ్యతిరేకించాలని కోరుతూ పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ గిరిరాజ్ కళాశాలలో జరిగింది. ఈ సంస్మరణ సభకు గిరిరాజ్ కళాశాల కార్యదర్శి నసీర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పౌర హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆల్గోట్ రవీందర్, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. సుధాకర్ మాట్లాడుతూ విద్యాలయాల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించుటకై, సమాజంలో ఉన్న అసమానతలు తొలగిపోవాలని, సమ సమాజ స్థాపనకై అసువులు బాసిన విద్యార్థి అమరవీరులు కామ్రేడ్ జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, చేరాలు, కోలాశంకర్ అని కొనియాడారు. ఉస్మానియా యూనివర్సిటీలో ప్రగతిశీల విద్యార్థి సంఘాన్ని ఏర్పాటు చేసిన కామ్రేడ్ జార్జిరెడ్డి మరణానంతరం జార్జిరెడ్డి వారసులుగా, పిడిఎస్యు స్థాపకుడు జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ అని తెలిపారు. విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో ప్రైవేటు, కార్పొరేట్ విద్యా వ్యాపారీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దోపిడి, పీడన లేని సమాజానికై, కుల, మత, లింగ భేదాలు లేని సమాజానికై ఉద్యమించాలన్నారు. విద్య, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో, కళాశాలల్లో, యూనివర్సిటీలో, వసతి గృహాలలో నెలకొన్న సమస్యలు పరిష్కారంగా కావాలంటే పోరాటమే మార్గమన్నారు. స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్స్, ఫెలోషిప్స్ రావాలంటే అమరవీరుల స్ఫూర్తితో విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్. అనిల్ కుమార్, గిరిరాజ్ కళాశాల అధ్యక్షుడు నాగేష్, నాయకులు మంగా, మమత, అర్చన, భాను, సోను, కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భీంగల్ మండలం బడా భీంగల్, చెంగల్, బాబాపూర్, పల్లికొండ తదితర గ్రామాలలో ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మంగళవారం పరిశీలించారు. రైతుల నుంచి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ వెంటదివెంట జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయాగౌడ్ తదితరులు ఉన్నారు.

## జిల్లా స్థాయి హ్యాండ్ బాగ్ టోర్నీ ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 14 బాలబాలికల హ్యాండ్ బాగ్ టోర్నమెంట్ ప్రారంభమైంది. జిల్లాలోని ఆలూరు మండల కల్లెడ జిల్లా పరిషత్ హై స్కూల్లో నిజామాబాద్ జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ అండర్ 14 బాయ్స్ అండ్ గర్ల్స్ హ్యాండ్ బాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల నుంచి బాలుర విభాగంలో 17 జట్లు, బాలికల విభాగంలో 16 జట్లు పాల్గొన్నాయి. ఈ ప్రారంభ కార్యక్రమానికి సభ దృక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్సార్ నాగరాజు, ముఖ్య అతిథులుగా ఆలూరు మండలం విద్యాధికారి ఎమ్. నరేందర్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు టి. విద్యాసాగర్ రెడ్డి పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభించారు. జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ టోర్నమెంట్ నిర్వహణ కార్యదర్శి పింజా సురేందర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో టిఆర్టియు మండల అధ్యక్షుడు సాయన్న, ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్లు సునీత, రాజేశ్, రమణ, మాధురి, అజ్మత్, శ్రీనివాస్, పిఈటిలు పాఠశాల ఉపాధ్యాయ బృందం, సభ్యులు పాల్గొన్నారు.



## కుల గణన సంప్రదింపుల సదస్సులో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



హైదరాబాదులో జరిగిన కులగణన సదస్సులో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుల గణన - సకల జనులకు ఆదరణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుటుంబ సర్వేపై కుల గణన సంప్రదింపుల సదస్సులో ముఖ్య అతిథిగా జాతీయ కాంగ్రెస్ అగ్ర నాయకులు, ఎంపీ రాహుల్ గాంధీ పాల్గొన్న సదస్సులో నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర ఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, రాష్ట్ర సహకారా యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, వితనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఆర్మూర్ కో ఆర్డినేటర్ వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (06-11-2024)mad_times of varha main (13-2).qxd 11/6/2024 6:22 AM Page 3



# ఫుట్ పాత్‌లపై అక్రమ నిర్మాణాలను తొలగించాలి

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త
- ట్రాఫిక్ నియంత్రణపై ఉన్నత అధికారులతో సమీక్షా నిర్వహించిన ఎమ్మెల్యే
- ట్రాఫిక్ నియంత్రణలో కూరగాయలు, వీధి వర్తకులకు, రైతు బజారులో స్టాల్స్ కేటాయించాలి
- చెత్త సేకరణలో మున్సిపల్ నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదు
- ఫుట్ పాత్ ను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వాటిని వెంటనే తొలగించాలి
- అధికారులకు నిక్కచ్చిగా ఆదేశించిన ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నగరంలో ట్రాఫిక్ నియంత్రణకై అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, మున్సిపాల్ కమిషనర్ దిలీప్ కుమార్, ట్రాఫిక్ ఏసీపీ నారాయణలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలో విచ్చలవిడిగా ఫుట్ పాత్ నిర్మాణాలు కబ్జాలు చేయడం వలన ట్రాఫిక్ నియంత్రణ కావడం లేదని తక్షణమే అక్రమ నిర్మాణాలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ను, ట్రాఫిక్ ఏసీపీని ఆదేశించారు. అదేవిధంగా రోడ్లపై కూరగాయలు, తోపుడు బండ్లతో వ్యాపారాలు కొనసాగించడం వలన అత్యవసర సమయాల్లో అంబులెన్సు కూడా వెళ్ళలేని పరిస్థితి ఉందని, వీధి వ్యాపారాలు చేసుకునే వారిని తక్షణమే రైతు బజారులోకి మార్చాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా పలు చోట్ల చెత్త వ్యర్థలను సరిగా తొలగించడం లేదని, మార్కెట్ వంటి పరిసరాలలో కుప్పలు తెప్పలుగా చెత్త పేరుకుపోయి ఉ ఒడటం వల్ల, డ్రైనేజీ వ్యర్థలను పూర్తిగా తొలగించని కారణంగా ప్రజలు అనారోగ్య బారిన పడాల్సి వస్తుందని, ఇలాంటివి పునరావృతం కాకుండా మున్సిపల్ అధికారులు ప్రతేక చొరవ తీసుకోవాలన్నారు. నగర అభివృద్ధికి, నాయకులు, ప్రజలు అధికారులు అందరు సమన్వయంతో పని చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రంలో ట్రాఫిక్ సీఐ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలోత్సవం పేరున జరిగే చదువుల పండుగను విజయవంతం చేయండి

**తల్లిదండ్రులు, విద్యార్థులు విద్యాసంస్థల యాజమాన్యాలకు విజ్ఞప్తి**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 12, 13 న మోపాల్ లోని రెసిడెన్సి పాఠశాలలో జరిగే బాలోత్సవం చదువుల పండుగ అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు రఘురాం మాట్లాడుతూ ప్రధానంగా ఈ కార్యక్రమం విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీయడం కోసం మరియు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం ప్రధాన ఉద్దేశమని ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాలుగు మండలాల పరిధిలోని (నిజాంబాద్ నార్త్, సౌత్, మోపాల్, రూరల్) సంబంధించిన ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు తమలో ఉన్న సృజనాత్మక శక్తిని నిరూపించుకునేందుకు అనేక రకాల పోటీలలో పాల్గొంటున్నారని అన్నారు. దీనికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు హాజరవుతున్నరని, 12, 13వ తేదీలలో ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు క్విజ్, వ్యాసరచన పోటీలు, ఇలాంటి అనేక కార్యక్రమాలు ఇందులో పొందుపరచాలని, అందరు భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రిజిస్ట్రేషన్ చేసుకుని వారు తమ పాఠశాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, ఏఐపీఎస్యూ జిల్లా కార్యదర్శి బోడ అనిల్, ఏ ఐ ఎఫ్ డి ఎస్ జాతీయ కన్వీనరత్రి మైత్రి, రాజశేఖర్, ఏఐపీఎస్ యు నగర కార్యదర్శి సందీప్, నాయకులు దినేష్, హర్షిత, నవీన్, కృష్ణ, చక్రి, శ్రీకాంత్, రఘు, కైలాస్ తదితరులు పాల్గొన్నారు.

## సెపక్ తక్రా రాష్ట్ర ఉపాధ్యక్షున్ని సన్మానించిన జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు సంజీవరెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్

ఇటీవల హైదరాబాద్ ఫాతే మైదాన్ లో జరిగిన తెలంగాణ సెపక్ తక్రా రాష్ట్ర ఎన్నికలలో రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎన్నుకోబడ్డ జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాధరి సంజీవ్ రెడ్డిని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈగ సంజీవరెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంజీవ్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎంపికవడం పై హర్షం వ్యక్తం చేస్తూ క్రీడాలను, క్రీడాకారులను మంచి శిక్షణ ఇచ్చి జిల్లా, రాష్ట్రజట్లకు ప్రతినిధ్యం వహించేవిధముగా క్రీడాకారులను తయారు చేయాలని సూచించారు.

## 490 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్



490 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. పశువైద్య మరియు పశు వర్ధక ఆధ్వర్యంలో మాక్లూర్ మండల మామిడి గ్రామంలో ,మండల పశువైద్యకారులు డాక్టర్ కిరణ్ దేశ్ పాండే,మరియు ఉమమాసాహెర్‌లు, పశువులకు, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గాలికుంటూ నివారణ టీకాలు వేశారు. పశులుకలిగిన రైతులకు, ఈ టీకాలపై అవగాహన కల్పించి, పలు సూచనలు చేశారు. పశువులకు ఈ వ్యాది సోకేతే,, పశువులపాల ఉత్పత్తి, పునరోత్పత్తి తగ్గుతుందని పాడి రైతులకు తెలియజేశారు. కార్యక్రమములో వీరితోపాటు హమ్మద్ పాషా వి ఏ,టి.వినిత వియల్ఒ,ఆర్.కల్యాణి టీవీఓ.ఆఫీస్ సబార్డెన్స్ గంగాధర్, శ్యామల ,మహేశ్వరీ, పుష్ప,గోపాలమిత్ర సుదీర్, సలీమ్,పాడిపెంపకం దారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు సిర్నాపల్లి విద్యార్థులు



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు సిర్నాపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ఎన్నికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ రాజ్ కుమార్ తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలోని అండర్ 17, అండర్ 14 రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సిర్నాపల్లి విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. అండర్ 17 విభాగంలో 9వ తరగతి చదువుతున్న శ్రీనివాస్, వీరేష్ ఎంపిక కాగా అండర్ 14 విభాగంలో 8వ తరగతి సాయి కిరణ్, శ్రీరామ్, భవ్య శ్రీ ఎంపికయ్యారన్నారు. ఈ క్రీడా పోటీలు యాదాద్రి భువనగిరి జిల్లాలోని మాదాపూర్ లో ఈ నెల 7 నుంచి 10 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను మండల విద్యాధికారి శ్రీధర్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు నాగరాజు, వీడిసి చైర్మన్ అశోక్, సభ్యులు, మాజీ సర్పంచ్ విజయ్, ఉప సర్పంచ్ నవీన్ గౌడ్, ఉపాధ్యాయ బృందం, గ్రామ యువజన సంఘాలు, గ్రామస్తులు అభినందించారు.

# కామ్రేడ్ జంపాల చంద్రశేఖర ప్రసాద్ స్ఫూర్తితో ఫాసిజం, రాజ్యహింసకు వ్యతిరేకంగా పోరాడుదాం

టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నిర్మాత కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ 49 వర్ధంతి సందర్భంగా పి డి ఎస్ యు నగర కమిటీ, పూర్వ విద్యార్థుల నాయకత్వంలో జంపాల ప్రసాద్ చదివిన ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఖిల్లా నుంచి కోటగల్లి వరకు మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మార్చ్ ను పి డి ఎస్ యు పూర్వ రాష్ట్ర నాయకులు ప్రముఖ న్యాయవాది గొర్రెపాటి మాధవరావు ప్రారంభించి ప్రసంగిస్తూ జంపాల ప్రసాద్ ప్రస్తుతం ఉన్న జూనియర్ కళాశాల ఖిల్లా, ఆనాడు ఇంటిగ్రేటెడ్ కాలేజీ గా ఉండేదని అందులో చదివినాడని తెలిపారు. జార్జిరెడ్డి అమరత్వం తర్వాత పిడిఎస్యును రాష్ట్రవ్యాప్త సంఘంగా అభివృద్ధి చేసిన జంపాల ప్రసాద్ నిజామాబాద్ జిల్లా నివాసిని తెలియజేశారు. 1975వ సంవత్సరంలో ప్రభుత్వం రాజ్య హింసలో భాగంగా ఎమ్మెల్సీ నీలం రామ చంద్రయ్యతో పాటు జంపాల ప్రసాద్ ను హత్య చేసిందని దుయ్యబట్టారు. మత ఉన్మాదం జార్జి రెడ్డిని హత్య చేస్తే, రాజహింస జంపాల ప్రసాదును బలి తీసుకుందని చెప్పారు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వం అటు మతోన్మాదాన్ని ఇటు రాజ్య హింసను ప్రోత్సహిస్తుందని అందులో భాగంగానే అర్బన్ నక్సల్స్ పేరిట ప్రశ్నించే వారిని అంతం చేస్తుందని అన్నారు. అమాయక ప్రజలను మతం పేరుతో విభజించి ఉన్మాదాన్ని రెచ్చగొడుతుందని విమర్శించారు. వచ్చే సంవత్సరం నాటికి జంపాల ప్రసాద్ మరణించి 50 సంవత్సరాలు అవుతున్నందున ఈ సంవత్సరం పొడుగునా అమరత్వాన్ని ఎత్తి పడుతూ కార్యక్రమాలు నిర్వహించాలని జంపాల ప్రసాద్ స్ఫూర్తితో రాజ్య హింసను, ఫాసిజంను ఎదురుకోవాలని పిలుపునిచ్చారు. ఈ మార్నింగ్ వాక్ ను ఉద్దేశించి మాజీ పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది వి. భాస్కర్ మాట్లాడుతూ జంపాల ప్రసాద్ కు మొదట నివాళి అర్పించారు. జంపాల ప్రసాద్ ను హత్య చేస్తే పిడిఎస్ యు ముగిసిపోతుందని ఆనాడు పాలకులు భావించారని, కానీ ప్రసాద్ అమరత్వం పొందిన నేటికీ పిడిఎస్యు అలుపెరుగని పోరాటాలను నిర్వహిస్తుందని తెలియజేశారు. విద్యార్థి అమరుల స్ఫూర్తితో విద్యారంగ సమస్యల సాధన కోసం పిడిఎస్యు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఖిల్లా కళాశాల నుంచి ప్రారంభమైన మార్నింగ్ వాక్ పవర్ హౌస్, గాజులు పెట్, గురుద్వారా మీదుగా పెద్ద బజార్, ఉషా మయూరి చౌరస్తా నుంచి కోటగల్లికి చేరుకుంది. మార్నింగ్ వాక్ లో నిజామాబాద్ లో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని, అధిక ఫీజులను నియంత్రించాలని, ప్రభుత్వం అందరికీ సమాన విద్యా అవకాశాలు కల్పించాలని, ఉచిత విద్యను కల్పించాలని, ఫీజు రియంబర్స్ మెంట్ స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలని, శాస్త్రీయ విద్యను సాధించాలని, మతోన్మాదం కులం ఉన్మాదం నశించాలని, విద్యార్థి అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ నినదించారు. ఈ కార్యక్రమంలో పూర్వ పి డి ఎస్ యు నాయకులు పరుచూరి శ్రీధర్, జి. రమేష్ బండమీది నరసయ్య, ఆకుల సత్యనారాయణ, గగన్ అన్వేష్, సాయినాథ్, దాసు, న్యూ డెమోక్రసీ నగర కార్యదర్శి నీలం సాయిబాబా, ఐ ఎఫ్ టి యు నగర కార్యదర్శి శివకుమార్, రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి, నాయకులు కృష్ణగౌడ్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ, అనంత, కార్మిక నాయకులు మల్లికార్జున్, నతానియల్, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు వనమాల సత్యం, నాయకులు రాజు, నరసయ్య, రాఘవపురం బ్రహ్మం, పి డి ఎస్ యు నగర నాయకురాలు ముక్త శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ డబ్బులు తక్షణమే విడుదల చేయాలని మహ ధర్నా



టైమ్స్ ఆఫ్ వార్తు– బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలో నేతాజీ చౌరస్తా వద్ద ఏబీవీపీ నాయకులు పెండింగ్లో ఉన్న 7800 కోట్ల స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులను వెంటనే విడుదల చేయాలని మహా ధర్నా చేపట్టారు. ఈ మహా ధర్నాతో రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగింది. ఏబీవీపీ రాష్ట్ర పిలుపుమేరకు ఈ ఆందోళన చేపట్టినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏబీవీపీ ఇందూరు విభాగ్ కన్వీనర్ కైరి శశిధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 7800 వేల కోట్లు స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు అని వెంటనే విడుదల చేయాలని, అదేవిధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా కాకుండా విద్యార్థుల పక్షాన ఉండి ఈ ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్య వ్యవస్థ నిర్వీర్యం చేస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించడం జరిగింది. ఏరి కోరి తెచ్చుకున్న తెలంగాణలో రాజకీయ నాయకుల స్వార్థం కోసం విద్యార్థి జీవితాలతో చెలగాటాలు ఆడితే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. రాష్ట్రం సాధించుకుంది విద్యార్థుల జీవితాలు బాగుపడతాయని, ఉద్యోగాలు వస్తాయని, కానీ రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మారుతున్నాయి, కానీ విద్యార్థుల జీవితాలు మారడం లేదంటూ ఆయన ఆరోపించారు. ఇది ఇలాగే కొనసాగితే రాష్ట్ర ప్రభుత్వాలకు గుణపాఠం చెప్తామని తెలిపారు. ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ మీరు ఇచ్చే భిక్ష కాదని, అది మా హక్కు అని విడుదల చేయకపోతే ఉద్యమాలుఉధృతమవుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్ని నగర కార్యదర్శి ప్రవీణ్, బోధన్ నగర కార్యదర్శి కూనాల్ సంజయ్, జగదీష్, దత్తు, అనిల్, ప్రభు, పవన్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## దండి స్వామిజీ ఆధ్వర్యంలో అయ్యప్ప మాలాధారణలు..



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ మండలం తాడుకోల్ శివారు ప్రాంతాల్లో గల శ్రీ దండి సుదర్శన ఆశ్రమంలో కార్తీక సోమవారం పురస్కరించుకుని బాన్సువాడ దండి ఆశ్రమ పీఠాధిపతి దండి సుదర్శన స్వామిజీ కరకమలములతో సుమారు 21 మంది బీర్కూర్ గ్రామానికి చెందిన స్వాములు లింగం గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలాధారణ గావించుకున్నారు. అనంతరం ఆశ్రమంలో ని కాశీ విశ్వేశ్వర స్వామివారి కి , కాలభైరవ, దత్తాత్రేయ స్వాములవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాలాధారణ స్వాములు మాట్లాడుతూ దండి స్వామిజీ ద్వారా మేము మాలాధారణ చేయడం మా అదృష్టం గా బావిస్తున్నామన్నారు.

## పకడ్బందీగా ఇంటింటి సర్వే చేపట్టాలి

**సబ్ కలెక్టర్ కిరణ్మయి..**

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

ఇంటింటి సర్వేలో ఎలాంటి తప్పులు దొర్లకుండా పకడ్బందీగా నిర్వహించాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మంగళవారం సర్వే సిబ్బందికి నిర్వహించిన శిక్షణ శిబిరంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని పలు సూచనలు, సలహాలు, అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజు, ఎంపీడీవో బషీరుద్దీన్, ఎంపీ ఓ సత్యనారాయణరెడ్డి, ఎంఈఓ నాగేశ్వరరావు సర్వే సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.



TIMES OF VARTHA (06-11-2024)mad_times of varha main (13-2).qxd 11/6/2024 6:22 AM Page 4


టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
06-11-2024


## శ్రీ కోట దుర్గమ్మ ఆలయంలో సామూహిక కుంకుమార్చన

### అన్న ప్రసాద వితరణ మహోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం సామూహిక కుంకుమార్చన మహోత్సవాన్ని మహిళలు ఘనంగా నిర్వహించారు. నాలుగు వారాల అన్న ప్రసాద వితరణ దాతగా నాగుల్గామ పద్మ- విట్టల్ గుప్తా శివదుర్గ గోల్డెన్ సిల్వర్ మర్చంట్ యజమాని వారి ఆర్థిక సౌజన్యంతో మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాదం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్, అధ్యక్షుడు ఉప్పరి లింగం తో పాటు కాలనీ మహిళలు, అమ్మవారి భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## రోడ్ సర్వే నిర్వహించిన మండల సర్వేయర్

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో నాగులవంచ నుండి తిరులాపురం వెళ్లే గణేష్ డొంకలో అక్కడక్కడ రైతుల మధ్య ఏర్పడిన వివాదాల దృష్ట్యా మండల సర్వేయర్ నవీన్ రోడ్ సర్వే నిర్వహించారు. రోడ్డు హద్దులను సర్వే ద్వారా నిర్ధారించినారు. రైతులు కూడా సమస్యలను అక్కడకక్కడే పరిష్కరించుకున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ అంబటి శాంతయ్య ,గ్రామ పెద్దలు నన్నక నాగేశ్వరరావు, తోటకూరి పుల్లారావు, జొన్నలగడ్డ సుధాకర్ ,అంబటి ప్రసాద్ ,వంకాయలపాటి శ్రీనివాసరావు, నన్నక అప్పారావు ,వంకాయలపాటి రోశయ్య , వందనపు వెంకటేశ్వర్లు,రోడ్డు కాంట్రాక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## నాగ దేవతలకు ప్రత్యేక పూజలు

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



నాగుల చవితిని పునస్కరించుకొని చంద్రుగొండ మండల వ్యాప్తంగా నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల పరిధిలోని మద్దుకూరు గ్రామ శివారు వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో ఉన్న నాగులపుట్టకు, మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం ఆవరణలో ఉన్న పుట్టలో నాగదేవతలకు మహిళలు గుడ్లు, పాలు, పోసి ప్రత్యేక పూజలు చేశారు. నాగుల చవితి అంటే నాగదేవ తలకు ఆరాధించే పండుగ కార్తీక మాసంలో దీపావళి అమావాస్య తర్వాత నాలుగవ రోజు అంటే చతుర్థి నాడు నాగుల చవితి పండుగను జరుపుకుంటారు.. నాగదేవతలకు పూజలు చేయడం ద్వారా దోషాలు తొలగి అంతా మంచే జరుగుతుందని భక్తుల విశ్వాసం.

## పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కఠిన చర్యలు

### చంద్రుగొండ సబ్ ఇన్స్ స్పెక్టర్ గంజి స్వప్న

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



ప్యాసింజర్ ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని నడిపితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చంద్రుగొండ సబ్ ఇన్స్ స్పెక్టర్ గంజి స్వప్న హెచ్చరించారు. మంగళవారం చంద్రుగొండ ప్రధాన సెంటర్ లోని జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ పనుల కోసం వెళ్తున్న కూలీలు ఆటోల్లో పరిమితికి మించి కూలోళ్లను ఎక్కించుకొని వెళ్తున్న ఆటోలను ఆపి జరిమానా విధించారు అనంతరం ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. రవాణా చట్టం ప్రకారం ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కించుకోవడం ద్వారా ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే ఆటోలో ఉన్న ప్రయాణికులకు ఒక్కరికి కూడా ఇన్సూరెన్స్ వర్తించదన్నారు. అలాగే ఆటోలో ఎక్కించుకున్న డ్రైవర్ పై కేసు నమోదు చేయడంతో పాటు. ప్రమాదానికి గురైన వారందరికీ వైద్య ఖర్చులు, ఆటో డ్రైవరే భరించాల్సి ఉంటుంది. కావున దీని దృష్టిలో పెట్టుకొని ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దన్నారు. అలాగే ప్రయాణికులు కూడా డబ్బులు కోసం ఆలోచించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో కళాజాత

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని అందుగుల పేట గ్రామంలో పోలీస్ కళాజాత బృందం కళా ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా సాంఘిక దురాచారాలు,సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, బాల్యవివాహాలు, మూఢనమ్మకాలు,హత్యలు ఆత్మహత్యలు, గంజాయి గుడుంబా తదితర సమాజాన్ని పీడించే దురాచారాలపై గ్రామీణ ప్రజల చైతన్య పరుస్తూ, షీ టీం, డయల్ 100, అభయ, యాప్ లు ఇతర రుగ్మతల పట్ల ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, అదనపు ఎస్ఐ శ్రీనివాస్, ఏఎస్ఐ మజీద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో రాణించాలి : ఏరియా జిఎం జి.దేవేందర్

### క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమితో కుంగిపోకుండా భవిష్యత్తు విజయాల కోసం సరైన ప్రణాళికలు రచించి, క్రీడల్లో మెలుకువలు పాటిస్తూ, క్రీడా స్ఫూర్తితో విజయాలు సాధించాలని సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని సింగరేణి ఉన్నత మైదానంలో వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యుపిఎస్ జిఏ)ఆధ్వర్యంలో,రెండురోజుల పాటు నిర్వహించనున్న కంపెనీ స్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్ ను ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వం కలుగుతుందని, ప్రతి ఒక్కరు తమకు నచ్చిన క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడాకారులు అందరూ క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొని, గెలుపు ఓటములను సమానంగా భావించాలన్నారు. కంపెనీ స్థాయి పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు కోల్ ఇండియా పోటీలలో పాల్గొని, తమ ప్రతిభను కనబరిచి, సింగరేణి కి మంచి పేరు తీసుకురావాలని కోరారు. రెండు రోజులపాటు జరగనున్న పోటీలలో పోటీలలో గెలుపొందిన వారికి చివరిరోజు నవంబర్ 6న బహుమతి ప్రధానము చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా కార్యదర్శి పైడీశ్వర్,పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, స్పోర్ట్స్ సమన్వయకర్త సీనియర్ పిఓ ఎం కార్తీక్, స్పోర్ట్స్ సూపర్వైజర్ కార్పొరేట్ పాస్నెట్,స్పోర్ట్స్ సూపర్వైజర్లు జాన్ వెస్లీ,సిహెచ్ అశోక్,హెచ్ రమేష్,పి శ్రీనివాస్,నరేందర్ రెడ్డి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఎస్ శివకృష్ణ ,జనరల్ కెప్టెన్ సాక శ్రీనివాస్,అన్ని ఏరియాల క్రీడాకారులు,అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణ భద్రత కొరకే షీ టీమ్స్

### విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

మహిళల రక్షణ భద్రతకి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అది తమ బాధ్యతఅని షీ టీమ్ సిబ్బంది తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజీ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు సైబర్ క్రైమ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో చట్టం, షీ టీమ్స్, మహిళ చట్టాలు, భద్రత, ఆత్మహత్య లు, చదువుపై శ్రద్ధ, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు మొదలగు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం సిబ్బంది మాట్లాడుతూ, సమాజంలో జరుగుతున్న పరిణామాల పట్ల మహిళలు, బాలికలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉన్నత శిఖరాలు అధిరోహించటానికి చదువు తప్ప వేరు మార్గం లేదని తెలిపారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి వృత్తిలో నైపుణ్యత సంపాదించుకుని మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలన్నారు. అమ్మాయిలని ఎవరైనా వేధింపులకు గురి చేసిన ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసినట్లు అయితే వెంటనే రామగుండం షీ టీమ్ నంబర్ 6303923700 లేదా డయల్ 100, స్థానిక పోలీసులకు ధైర్యంగా ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.ఎటువంటి విషయాలు ఉన్న తల్లిదండ్రులతో ధైర్యంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థినిలు నేటి కాలంలో సెల్ ఫోన్ వినియోగం ఎక్కువైంది చాలామంది సోషల్ మీడియాకు అలవాటుపడి సమయాన్ని వృధా చేసుకోవడం జరుగుతుందని, విద్యార్థి దశలో సెల్ ఫోన్ వినియోగం తగ్గించుకుని, చదువుపై శ్రద్ధ కనబరచాలని సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుండే చదువుపై శ్రద్ధ కనబరచాలి, చదువుతూనే ఏదైనా సాధించవచ్చునని ఉద్యోగాల్లో ఉన్నత స్థితిలో ఉంటారని తెలిపారు. ఉన్నత ఆశయాలు చదువులో ముందంజ సమాజంలో గొప్ప పౌరులుగా తీర్చి దిద్దడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు యుక్త వయస్సు లో తాత్కాలిక ఆనందాల కోసం ఆకర్షణలకు ప్రలోభాలకు గురై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, చిన్న చిన్న విషయాలకు ఆవేదనకు గురై, కృంగి పోయి, ఒత్తిడికి లోనై ఆత్మహత్యలకు పాల్పడవద్దన్నారు. క్రమ శిక్షణ, పట్టుదలతో సామర్థ్యం, బాధ్యతతో పనులు నిర్వహించుకోవడం,పెద్దలను తల్లితండ్రులను గౌరవించడం మొదలగు విషయాలను అలవర్చుకోవాలన్నారు. బాలికలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షీ టీం సిబ్బంది శ్రావణ్ కుమార్,జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.




## ఇందిరమ్మ కమిటీలతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

### బిజెపి మండల అధ్యక్షుడు బోగి కృష్ణయ్య



టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్ళను ఇందిరమ్మ కమిటీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి పేదవాడికి ఇవ్వాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు భోగి కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు.. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇస్తున్న ఇండ్లను కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు నిర్ణయించడం ఏంటని ప్రశ్నించారు.. నిధులు రాష్ట్ర బడ్జెట్ నుంచి ఇస్తున్నారా..? లేదా కాంగ్రెస్ పార్టీ నుంచి ఇస్తున్నారా..? అని ఆయన ప్రశ్నించారు.. ఈ ఇందిరమ్మ కమిటీల ద్వారా అందరికీ లబ్ధి చేకూరాదని. కేవలం కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారికే లబ్ధి చేకూరే అవకాశం ఉందని. ప్రజల్లో కూడా అదే అపోహ ఏర్పడిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం అధికారుల చేతనే సర్వే చేపట్టి కులం మతం భేదం లేకుండా అర్హులందరికీ ఇండ్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆత్మహత్య చేసుకున్న సింగరేణి కార్మికుడు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో మంగళవారం రైలు కిందపడి సింగరేణి కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మందమర్రిలోని మూడో జోన్ కు చెందిన గురిజాల మొగిలి (60) రవీంద్ర ఖని రైల్వే స్టేషన్ సమీపంలో డౌన్ లైన్ పై గుర్తుతెలియని రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా, ఆరోగ్యం కుదుట పడకపోవడంతో జీవితంపై విరక్తి చెంది, ఆత్మహత్యకు పాల్పడ్డాడని భావిస్తున్నట్టు రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడు మందమర్రి ఏరియాలోని కేకే ఓసిపిలో విధులు నిర్వహిస్తున్నాడు. ఈ మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బీసీ కమిషన్ ఏర్పాటు హర్షనీయం

### బిసి నేత జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి సత్యనారాయణ



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

రాష్ట్రంలోనీ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కుల గణనకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు కృషి చేయాడం హర్షనీయమని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు పెద్దపల్లి సత్యనారాయణ తెలిపారు. మంగళవారం పట్టణంలోని పాత బస్టాండ్ జయశంకర్ చౌరస్తాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీసీ కుల గణనకు కమిషన్ ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి, కమిషన్ ఏర్పాటుకు కృషి చేసిన బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న కుల గణనలో బీసీ కులస్థులందరు పాల్గొని, కుల గణనకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల ఐక్య వేదిక నాయకులు బండారి రాజేశం, అంకం రాజ్ కుమార్, మడిపల్లి వెంకటేశ్వర గౌడ్,డాక్టర్ శంకరయ్య,గాజుల ప్రతాప్, సింగతి రంగనాథ్,దూలం రవి,కంది ప్రసాద్,బైరాజు శ్రీనివాస్, ఎనగందుల శ్రీనివాస్, విద్యాసాగర్ లు పాల్గొన్నారు.

## మేధస్సుకు పదును పెట్టే క్రీడ చదరంగం




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం కలుగుతుండగా, కేవలం మేదస్సుకు పదును పెట్టే క్రీడా చదరంగం మాత్రమేనని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) కార్యదర్శి సిహెచ్ ఫణిరాజ్, రాష్ట్ర చదరంగం అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎండి సిరాజ్ ఉర్ రెహమాన్ లు తెలిపారు. నల్లుల శివ సౌజన్యంతో మంగళవారం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్, జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 14-17 బాల బాలికలకు ఆధ్వర్యంలో నిర్వహించిన జోనల్ స్థాయి చెస్ పోటీలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై, పోటీలను ప్రారంభించారు. ఈపోటీలకు నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల్, ఆసిఫాబాద్ జిల్లాల నుండి ఎంపికైన 80 మంది చెస్ క్రీడాకారులు జోనల్ స్థాయి టోర్నమెంట్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లుల శివ, నల్లుల శంకర్, ఆసిఫాబాద్ ఎస్జీఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంకటేష్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చదరంగం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈగ కనకయ్య, చీఫ్ ఆర్బిటార్ ఏ కల్పన, ఆసిఫాబాద్ జిల్లా జాయింట్ కార్యదర్శి రవీందర్, పాఠశాల పిఈటి లు కే కుమార్, రేణుక, మిమ్స్ పిఈటి శ్రీనివాస్, ఆర్గనైజర్ శ్రీనివాస్, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల పిడి, పిఈటి లు పాల్గొన్నారు.

## పదోన్నతి పత్రాలు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



సింగరేణి ఏరియాలోని కాసీపేట 2 గనులో విధులు నిర్వహిస్తున్న 92 మంది బదిలీ వర్కర్లకు జనరల్ మజ్దూర్ పదోన్నతి పత్రాలు అందజేశారు. మంగళవారం గనిపై నిర్వహించని కార్యక్రమానికి గని మేనేజర్ జి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై, కార్మికులకు పదోన్నతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా గని మేనేజర్ జి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, బదిలీ వర్కర్ నుండి జనరల్ మజ్దూర్ లుగా పదోన్నతి పొందిన కార్మికులకు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. గనిలో పని ప్రదేశాల్లో రక్షణ పద్ధతులు విధులు నిర్వహించి, ఆధిక ఉత్పత్తి సాధించడంలో కార్మికులకు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ద్విచక్ర వాహనం పై విధులకు వచ్చే సమయంలో సైతం హెల్మెట్ ధరించాలని, కార్మికులు గైర్హాజరు శాతం తగ్గించి, సింగరేణి ఉత్పత్తికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గని ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్, గని రక్షణాధికారి రవిశంకర్, గని ఉన్నతాధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (06-11-2024)mad_times of varha main (13-2).qxd 11/6/2024 6:22 AM Page 5



## పట్టభద్రులు ఓటర్ నమోదును నిర్లక్ష్యం చేయకండి

**పద్మావతి వెల్ఫేర్ ఫౌండేషన్స్ ఆధ్వర్యంలో ఉచితంగా ఓటురు నమోదు**

**గత నెల రోజులుగా నిర్వహిస్తున్న వల్లకొండ రంజిత్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న ఓటర్ నమోదు కార్యక్రమం బుధవారంతో ముగుస్తుందని, పట్టభద్రులు తమ ఓటరు నమోదును నిర్లక్ష్యం చేయవద్దని ఐఎన్టియుసి పట్టణ అధ్యక్షుడు, న్యాయవాది వల్లకొండ రంజిత్ గౌడ్ మంగళవారం ప్రకటనలో కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత నెల రోజులుగా పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతున్న సంగతి విధితమేనని పట్టణంలోని పాత బస్టాండ్ లో పద్మావతి వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా ఓటర్ నమోదు కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2021 లోపు డిగ్రీ పూర్తి చేసిన ప్రతి పట్టభద్రుడికి ఉచితంగా ఓటర్ నమోదు సేవలు అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు సుమారు 250 మంది పట్టభద్రులకు ఉచితంగా ఓటర్ నమోదు నిర్వహించడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. బుధవారం ఈ ప్రక్రియ ముగియనుండడంతో 2021కి ముందు డిగ్రీ పూర్తి చేసిన ప్రతి పట్టభద్రుడు తమ సెంటర్ ద్వారా ఫారం 18 లో ఓటర్ నమోదు చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్ ప్రక్రియలో సమస్యలు ఎదురవ్వవచ్చునని, ముందస్తుగా సైట్ లో మోరేయించే అవకాశం ఉన్నందున, అతి త్వరగా ఓటరు నమోదు పూర్తి చేసుకోవాలని కోరారు. ఓటరు నమోదు ప్రక్రియను చేయించుకునే అవకాశము ఉన్నవారు తమ డాక్యుమెంట్లను వాట్సాప్ నంబర్ 9666144500 కు పంపితే, తాము అవసరమైన సహాయాన్ని అందిస్తామని తెలిపారు. ఈసందర్భంగా పట్టభద్రుల కోసం ఉచిత ఎన్రోల్మెంట్ సెంటర్ ఏర్పాటు చేసిన వల్లకొండ రంజిత్ గౌడ్ కు పలువురు పట్టభద్రులు అభినందనలు తెలియజేశారు.

# కార్మిక చందాపై గందరగోళంలో కార్మికులు

**గుడి పేరుపై ఎలా రికవరీ చేస్తారంటున్న ప్రతిపక్షాలు**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రతి సంవత్సరం కార్మిక సంఘాలు కార్మికుల నుండి యూనియన్ కొరకు చందాలు వసూలు చేయడం ఆనవాయితీగా వస్తున్నది. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా గతంలో కార్మిక చందాలు వద్దన్న టీబీజీకేఎస్ సైతం కార్మికుల నుండి చందాల వసూలు కొరకు సంతకాలు కార్మికుల అనుమతి తీసుకోవడం జరిగింది కానీ అక్టోబర్ కార్మికుల వేతనాలలో 1835 గుడి చందా పేరుతో రికవరీ కావడంతో పలు విమర్శలకు దారితీస్తున్నది. గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ టెక్నికల్ ప్రాబ్లం వలన తాము రాయించుకున్న చందా డబ్బులు పేషెంట్లో గుడి పేరు పై రికవరీ చేయించుకున్నామంటూ పోస్టర్లు వేయడం దీనిపై పలు సంఘాలు గందరగోళాన్ని సృష్టిస్తున్నాయంటూ చెబుతున్నారు కానీ ప్రతిపక్ష సంఘాలైన సిఐటియు హెచ్ఎంఎస్, టిబిజికేఎస్ లతోపాటు ప్రాతినిధ్య సంఘంగా ఉన్న ఐఎన్టియుసి సైతం కార్మికుల వేతనాలలో నుండి గుడి పేరు పై చందా రిక్వైరీ చేయడం సరైనది కాదని, కార్మిక సంఘానికి అంటూ ఒక కోడ్ ఉండగా ఎందుకు ఈ విధంగా రికవరీ చేశారని పలు విమర్శలు గుప్పిస్తున్నారు. అసలు గనుల పైన టెంపుల్ కమిటీలో ఎలాంటి చర్చ తీర్మానం లేకుండా ఏ విధంగా యూనియన్ పై రికవరీ చేస్తారని ఈ డబ్బులను గుడి కొరకే వినియోగించాలని కొన్ని యూనియన్లు అంటుంటే మరికొందరు యాజమాన్యం గాని యూనియన్ గాని ముందుగా కార్మికులకు నోటీస్ బోర్డ్ పై తెలియజేయకుండా రికవరీ చేయడం పట్ల కార్మికుల సైతం గుర్రుగానే ఉన్నారు. అంతేకాకుండా కొంతమందికి కార్మికులకు యూనియన్కు సభ్యత్వం రాయకుండా రికవరీ చేశారని మొత్తుకుంటున్నారు. దీనిపై వివరణ ఇవ్వాల్సిన యాజమాన్యం రికవరీ జరిగిన తర్వాత నాలుగవ తారీకున గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలకు చెక్ ఆఫ్ సిస్టం గురించి సర్క్యులర్ ఇవ్వడం గమనార్హం.

## బాలానగర్‌లో లయన్స్ క్లబ్ వారి హాస్పిటల్ ఎక్స్టెన్షన్ బ్లాక్‌కు శంకుస్థాపన

**ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ...**

**ప్రజలకు సేవ చేయడంలో లయన్స్ క్లబ్ ముందుంటుంది : బండి రమేష్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ప్రపంచవ్యాప్తంగా లయన్స్ క్లబ్ సేవలు అవసరమైన ప్రతి సందర్భంలోనూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నాయని బహుశా ఇలాంటి సంస్థ ప్రపంచంలోనే మరొకటి లేదని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు బాలనగర్ లో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన హాస్పిటల్ ఎక్స్టెన్షన్ బ్లాక్ కు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బండి రమేష్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా ప్రజలు ఆపద సమయంలో ఉంటే తన ఆపన్న హస్తాన్ని ఇచ్చి లైన్స్ క్లబ్ ఆదుకుంటుందన్నారు ప్రజలకు సేవ చేయడంలో లయన్స్ క్లబ్ ముందుంటుందన్నారు జబ్బు వచ్చిన తర్వాత చికిత్స తీసుకునే కంటే ఆ జబ్బు రాకుండా చూసుకోవడం మంచి పరిణామం అని రమేష్ పేర్కొన్నారు లయన్స్ క్లబ్ సేవలు గ్రామాల్లోకి సైతం వెళ్లాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, పులి శివకుమార్ గౌడ్, కొప్పిశెట్టి దినేష్ కుమార్,



గంధం రాజు, సంజీవ, డివిజన్ ప్రెసిడెంట్ మధు గౌడ్, బాల నరసింహ, అనిల్, నరేందర్ భరత్ తదితరులు పాల్గొన్నారు...

## రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికిన యుగంధర్ రెడ్డి

**కార్యక్రమం లో పాల్గొన్న బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



హైదరాబాద్ బోయిన్ పల్లి గాంధీ ఐడియాలజీ సెంటర్ లో నిర్వహించనున్న కుల గణన సంప్రదింపుల సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొంటున్న ఏఐసీసీ అగ్రనేత, లోక్ సభ విపక్ష నేత రాహుల్ గాంధీకి బోయిన్ పల్లి చిన్న తోకటవద్ద కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ కూకట్ పల్లి ముఖ్యనాయకులతో ఘన స్వాగతం పలికిన ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి..

## రఘునాథపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో క్షేత్ర పాలకునికి ప్రత్యేక పూజలు

టైమ్స్ అఫ్ వార్త-రాజాపేట రిపోర్టర్ గజం శ్రవణ్



యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పాదాల చెంత నుండి అతి చెరువులోనున్న రఘునాథపురం గ్రామం లో వేంచేసి యున్న కలియుగ ప్రత్యక్ష దైవం కోరిన కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం మంగళవారం నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ క్షేత్ర పాలకుడైన శ్రీ అభయాంజనేయ స్వామి వారికి మంగళవారం విశేషమైన రోజు సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ అభయాంజనేయ స్వామి వారికి పంచామృతాలతో సుగంధ ద్రవ్యాలతో పంచ సూక్తాలు, మన్య సూక్త పఠనాలతో, శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో ప్రత్యేక అభిషేకాలు ఆలయ అర్చకులు శ్రీ సౌమిత్రి రఘునాథ చార్యులు ఘనంగా నిర్వహించారు అనంతరం శ్రీ స్వామివారికి నూతన వస్త్రాలతో శోభాయమానంగా అలంకరించి సింధూరం లేపనం నిర్వహించి తమలపాకులతో నాగవల్లి దళార్చన వివిధ రకాల పుష్పాలతో హనుమాన్ చాలీసా పారాయణం అష్టోత్తర శతనామార్చనలు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు అనంతరం స్వామివారికి నైవేద్యం నివేదనలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు ఆలయ అర్చకులు రఘునాథచార్యులు సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు ఆలయంలో విష్ణు సహస్రనామ పారాయణ నిర్వహించారు, తదుపరి కార్తీక పురాణ పఠనం చేసి ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఇందిరా పార్క్ దగ్గర ఆటో జేఏసీ ఆధ్వర్యంలో మహాధర్నా

**కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఇందిరా పార్క్ దగ్గర ఆటో జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నా కార్యక్రమంలో మాజీ మంత్రులు, శాసనసభ్యులు, మాజీ శాసనసభ్యులతో కలిసి పాల్గొని అనంతరం పారాడైజ్ హోటల్ సికింద్రాబాద్, లో భోజనం చేసిన మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులతో కలిసి పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు...

## పోలీసుల ఆధ్వర్యంలో కళాజాత




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని అందుగుల పేట గ్రామంలో పోలీస్ కళాజాత బృందం కళా ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా సాంఘిక దురాచారాలు,సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాల నివారణ,బాల్యవివాహాలు,మూఢనమ్మకాలు,హత్యలు ఆత్మహత్యలు, గంజాయి గుడుంబా తదితర సమాజాన్ని పీడించే దురాచారాలపై గ్రామీణ ప్రజల చైతన్య పరుస్తూ, షీ టీం, డయల్ 100, అభయ, యాప్ లు ఇతర రుగ్మతల పట్ల ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, అదనపు ఎస్ఐ శ్రీనివాస్, ఏఎస్ఐ మజీద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారం ఉన్న లేకున్నా ప్రజా క్షేత్రంలో సర్వేల్ బిఆర్ఎస్ నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్



సర్వేల్ గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన కీశే.గాదపాక రాములు, సాలమ్మ కుమార్తె గాదపాక తేజ వివాహానికి బిఆర్ఎస్ సర్వేల్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూ. 8వేల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్టెల బిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శి నలపరాజు నర్సింహ, గ్రామ శాఖ అధ్యక్షు డు వీరమాల్ల జంగయ్య గౌడ్, రామ లింగేశ్వర స్వామి దేవాలయ మాజీ చెర్మెన్ వేనుముల జగన్ రెడ్డి , కట్టెల సత్తయ్య, ఈసం రమేష్, మోగిలిపాక రఘుపతి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఐ వెంకటేశ్వరరావుకి దీపావళి శుభాకాంక్షలు

**తెలియజేసిన పిడికిటి గోపాల్ చౌదరి, శేషగిరి నాయుడు, శ్రీధర్ చారి**




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి తరపున కెపిహెచ్ బి పోలీస్ స్టేషన్ సిఐ వెంకటేశ్వరరావుకి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడికిటి గోపాల్ చౌదరి శేషగిరి నాయుడు శ్రీధర్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో , పోలీసు వారికి వచ్చిన సమాచారం మేరకు గంజాయి రవాణా చేస్తున్న గోడెపు రాజు సన్ ఆఫ్ లేట్ రామ నాయుడు , వయస్సు 51 సంవత్సరాలు విశాఖపట్నం, అనే వ్యక్తి ని పోలీస్ లు కూకట్ పల్లి గవర్నమెంట్ జూనియర్ కాలేజీ సమీపంలో ని బస్ స్టాప్ వద్ద సోమవారం సాయంత్రం నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా, అతని దగ్గర 2.3 కేజీల గంజాయి దొరకడం తో స్వాధీనం చేసుకొని, గంజాయి ని సీజ్ చేశారు. అనంతరం అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అతనిపై ఇదివరకే జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి కేసు పైన 8 నెలలు జైలు జీవితం గడిపి 3 నెలల క్రితమే బయటికి వచ్చినట్లు పోలీస్ లు తెలియజేసారు. పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు...అతడిని న్యాయస్థానం ముందు హాజరు పరిచారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త, నాగారం



విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందిన సంఘటన నాగారం మండలం వర్ధమానుకోట గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆకుల నాగయ్య తన వ్యవసాయ పొలం వద్ద పశువుల మేపుతుండగా కాడి ఎద్దుకు ట్రాన్స్ఫార్మ్ పక్కన విద్యుత్ తీగలు తగిలి ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన ఎద్దు విలువ 90000 ఉంటుంది. వ్యవసాయ అరక ఎద్దు మృతి చెందడంతో రైతు కన్నీరు మున్నీరుగా విలపించారు. ప్రభుత్వం ఆర్థిక సాహాయం అందించి రైతును ఆదుకోవాలని రైతు వాపోయారు.

TIMES OF VARTHA (06-11-2024)mad_times of varha main (13-2).qxd 11/6/2024 6:22 AM Page 6



## సర్వే వివరాలతోనే పథకాలు, ఇంటింటి సర్వేకు

# ప్రజలందరూ సహకరించాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ**

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్



రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల6వ,తేదీ నుంచి చేపట్టబోయే ఇంటింటికి సమగ్ర సర్వే సామాజిక,ఆర్థిక,విద్యా, రాజకీయ, కులాల సర్వే కు రాష్ట్ర ప్రజలంతా సహకరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ పత్రిక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో రాహుల్ గాంధీ ఎన్నికలలో ఇచ్చిన మాట మేరకు ఈ జరుగుతున్న ఈ సర్వేను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఈ సర్వే రాబోయే కాలంలో అన్ని రకాల పథకాలను లబ్ధిదారులకు అందించేందుకు ఒక మెగా హెల్త్ చెకప్ మాదిరిగా ఉపయోగపడుతుందన్నారు.ఈ నేపథ్యంలో ఈ సర్వేలోసమాచారం సేకరిస్తున్నవారు,సమాచారం తెలుపు తున్నవారు ప్రతి తెలంగాణ బిడ్డ ఈ సర్వేలో భాగస్వాములు కావాలని సరితమ్మ కోరారు.రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు, ఎస్సీ,ఎస్టీ,పౌరులతో పాటు ఇతర బలహీనవర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ అవకాశాలపై ప్రణాళికలు రచ్చించి వాటిని అమలు చేయడం నిమిత్తం ఈ సర్వే కోసం ఫిబ్రవరిలోనే శాసనసభలో సిఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వం ఏకగ్రీవ తీర్మానం చేసిందని మునుగోడు నియోజకవర్గం లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే సహకారంతో సబ్బండ కులాలకు ప్రభుత్వ పథకాలు అందించే విధంగా కాంగ్రెస్ శ్రేణులు కృషి చేస్తారని ప్రజలు సహకారం అందించి సమగ్ర సర్వే విజయవంతం అయ్యే విధముగా చూడాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఇంటింటికి సమగ్ర సర్వే చేపట్టాలని రాష్ట్ర క్యాబినెట్ శ్రీకారం చుట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి నోముల మాధవరెడ్డి,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ్మా,పి ఎ సిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ,ఎస్టీ సెల్ నాయకులు కాట్రూట్ రవీందర్ నాయక్,బానోతు లాలు,సీనియర్ నాయకులు జక్కల విక్రమ్,ఉప్పల నాగరాజు,గునిగంటి రాజు గౌడ్,కొండ నవీన్ గౌడ్, లింగంపల్లి నరసింహ,బొమ్మరబోయిన రవికుమార్, కాట్రతు రాములు,తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ధాన్యం కొనుగోలు, అంగన్వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మరిపెడ మండలం చిల్లంచెర్ల, రాంపూర్, దంతాలపల్లి, పెద్దముప్పారం,పెద్ద వంగర, లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను, పెద్ద వంగర అంగన్వాడీ కేంద్రాల ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని, కేంద్రాలలో మౌలిక వసతులు త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, సౌకర్యాలు కల్పించాలని, సన్నరకం, దొడ్డు రకం, కేంద్రాలలో రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తూ కొనుగోలు చేపట్టాలని, రైతు యొక్క ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, తదితర అంశాలను ఆన్లైన్లో వెంటనే నమోదు చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు మ్యచ్చర్, వచ్చే విధంగా ఎలా చర్యలు తీసుకోవాలో అవగాహన కల్పించాలన్నారు, ప్రభుత్వ సూచనల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సెంటర్ నిర్వాహకులు నిర్వహించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు, రైస్ మిల్లర్లు సహకరించాలని, జిల్లా వ్యాప్తంగా (226) కేంద్రాలు కొనసాగుతున్నాయని, పెద్దవంగర అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న పోషక ఆహార వివరాలు అడిగి తెలుసుకున్నారు, శ్యామ్, మ్యామ్, పిల్లల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డి ఎస్ ఓ ప్రేమ్ కుమార్, సెంటర్ నిర్వాహకులు సంబంధిత తహసీల్దారులు తదితరులు పాల్గొన్నారు,

## భువనగిరి మండల ఆదర్శ రైతుల అధ్యక్షులుగా ములుగు లక్ష్మయ్య

**రైతులకు అన్ని విధాల సహకరిస్తా : ములుగు లక్ష్మయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం ఆదర్శ రైతులు జిల్లా కేంద్రంలో సమావేశమయ్యారు. భువనగిరి మండలానికి చెందిన 75 మంది ఆదర్శ రైతులకు సమావేశం అయ్యారు. ఈ మేరకు మండల ఆదర్శ రైతుల అధ్యక్షులుగా ములుగు లక్ష్మయ్య, ఉపాధ్యక్షురాలుగా వంగేటి నవనీత, ప్రధాన కార్యదర్శిగా కొండ సంధ్య, కార్యదర్శిగా మచ్చ భాస్కర్, కోశాధికారిగా కంచి లలిత కార్యదర్శి 2గా బీస సంధ్య, మాటూరి కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా, బీసా సంధ్య రాంపల్లి చంద్రం, బండారు పోశయ్య, జానకిరామ్, గోపగాని మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, ఈ మేరకుస్థానిక జూనియర్ కళాశాల మైదానంలో భువనగిరి మండలానికి చెందిన 75 మంది ఆదర్శ రైతులు కొండ సంధ్య అధ్యక్షతన సమావేశమై నూతన మండల ఆదర్శ రైతుల కార్యవర్గ సమావేశాన్ని ఎన్నుకున్నారు. మండల వ్యాప్తంగా 250 మంది ఆదర్శ రైతులకు అనుసంధాన కర్తగా వ్యవహరిస్తారు. రైతులకు ప్రభుత్వ పరంగా అదే సహాయాలను వివరిస్తారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్‌ను సన్మానించారు. అన్నదాతలకు కావాల్సిన సహాయ సహకారాలను అందిస్తానని తంగాలపల్లి రవికుమార్ అన్నారు.అంతేగాక రాష్ట్రవ్యాప్తంగా 16,000 మంది ఆదర్శ రైతులు ఉన్నారని తంగళ్ళపల్లి రవి తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ఆదర్శ రైతుల ఎన్నికలను రద్దు చేయగా తమ కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో ఆదర్శ రైతులు మండలాల వారిగా ఆదర్శ రైతుల సంఘాలను ఎన్నుకోవడం ఆదర్శనీయమని ఆయన వివరించారు.

## బిఆర్ఎస్ హాయంలోనే వందలాది విద్యార్థుల అస్వస్థత కేసులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే ఎంతో మంది విద్యార్థుల అస్వస్థతకు సంబంధించి వందలాది కేసులు వెలుగు చూశాయని, సిరిసిల్ల నుంచి సిద్దిపేట దాకా ఎంతో మంది విద్యార్థులకు అస్వస్థతకు గురయ్యారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అనసూయ సీతక్క పేర్కొన్నారు. ఆనాటి కేసులు తలచుకుంటే హైకోర్టు విచారణ చేసేంత స్థాయిలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదయ్యాయని గుర్తు చేశారు. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై రాజకీయాలు చేయడం మానుకోవాలని, మెరుగైన చికిత్స అందిస్తున్నామని మంత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ ప్రభుత్వాన్ని ఆడిపోసుకోవడం ఇకనైనా ఆపాలని ఆమె బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావుకు సూచించారు.

## మహిళపై గ్యాంగ్‌రేప్

(మొదటి పేజీ తరువాయి)..

కన్నేసిన ముగ్గురు కామాంధులు ఆటోలో ఆమె వద్దకు వచ్చారు. తమ ఇంట్లో బట్టలు ఉతికే పని ఉందని డబ్బులు ఇస్తామని మహిళకు నిందితులు మాయ మాటలు చెప్పారు. బట్టలు ఉతికితే డ బ్బులు వస్తాయని ఆశ పడిన మహిళ వారితో ఆటోలో బయలుదేరింది. మహిళను తీసుకుని నిందితులు తాము ఉంటున్న ఓంనగర్‌కు వచ్చారు. ఆ తర్వాత మహిళ నోటిలో గుడ్డలు కుక్కి ముగ్గు రు అత్యాచారం చేశారు. వారి నుంచి తప్పించుకునేందుకు మహి ళ కేకలు వేయడంతో పక్కింటి మహిళ వచ్చి తలుపు కొట్టి తీయ గా, బాధితురాలు రూము నుంచి బయటికి పరిగెత్తింది. వెంటనే అక్కడే ఉన్న మహిళలు బాధితురాలికి దుస్తులు ఇచ్చారు. అనంత రం మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేశారు. బాధిత మహిళను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించా రు. పరారైన ముగ్గురు నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినట్లు మధురానగర్ ఇన్స్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. పోలీసుల అదుపులో ఓ నిందితుడు ఉన్నట్లు తెలిసింది. ఇ దిలాఉంటే మహిళపై అత్యాచారం జరిగిన గదిని పోలీసులు సీజ్ చేశారు. నెలక్రితమే నిందితులు రూమ్‌ను అద్దెకు తీసుకుని ఉం టున్నట్లు తెలిసింది. నిందితులు రోజు మద్యం తాగేవారని, గొడవలు పడేవారని స్థానికులు తెలిపారు.

## వరి దిగుబడిలో నయా రికార్డు

(మొదటి పేజీ తరువాయి)..

అంచనా వేస్తు న్న దిగుబడిలో 91 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ఆస్కారం ఉందన్నారు. అం దులో 47 లక్షల మెట్రిక్ టన్నులు సన్నాలుగా,44 లక్షలు దొడ్డు రకం ఉంటాయన్నారు. ఖరీఫ్ నుండి సన్నాలకు బోనస్‌గా క్వింటా ఒక్కంటికి 500 రూ పాయలు ప్రకటించిన నేపథ్యంలో రైతులు సన్నాల వైపు మొగ్గు చూపారన్నారు. దిగుబడిలో సన్నాలు 47 లక్షల అంచనాయే ఇందుకు నిదర్శనమన్నా రు. ఈ మొత్తం కొనుగోలుకు గాను 30 వేల కోట్లు అవుతుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికే 20వేల కో ట్లు విడుదల చేసిందని ఆయన తెలిపారు. పరిస్థితులను బట్టి అప్పటికప్పుడు అదనంగా నిధులు- విడుదల చేసేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోలు విషయంలో అధికారు లు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించా రు. అదే సమయంలో రైతులు అయోమయంలో పడకుండా ప్రజాప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ రైతాంగంలో అవగాహన కల్పించాలని మం త్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజాప్రతినిధులకు సూచించారు. కొనుగోలులో ఎక్కడా రాజీ పడేది లేదని, ముమ్మాటికీ ఇది రైతు పక్షపాత ప్రభుత్వమని, రై తులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ఆయన చెప్పారు. అత్యధికంగా రికార్డు స్థాయిలో పంట దిగుబడి ఆయిన నేపథ్యంలో ధాన్యం కొనుగోలు అనేది ప్రభుత్వానికి పరీక్షా కాలమని, ఇం దులో ప్రజాప్రతినిధులు విధిగా భాగస్వామ్యం కా వాలని ఆయన కోరారు. ప్రజాప్రతినిధులు ఏమరుపాటుతో వ్యవహరించి ఎక్కడికక్కడ ధాన్యం కొ నుగోళ్లు పకడ్బందీగా జరిగేలా చూడాలని ఆయన చె ప్పారు. ప్రభుత్వానికి ఎక్కడా అప్రతిష్ట రాకుండా చూడాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజాప్రతినిధులను కోరారు.



## సీసీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన వెన్ రెడ్డి రాజు



టైమ్స్ అఫ్ వార్త - చౌటుప్పల్ రిపోర్టర్ గజం శ్రవణ్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల పట్టణ కేంద్రంలోని బంగారిగడ్డ మజీద్ పక్కన సిసి రోడ్డు నిర్మాణం పనులను మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్,రామాలయ గుడి చైర్మన్ బొబిల్ల మురళి, ఎండి అన్ను బాయ్, ఉడుగు వెంకటేష్,యేసు, యేజాస్, చోటె బాయ్,జమీర్, వహీద్, ఇబ్రహీం,అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం ఐక్యంగా పని చేయాలి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొక్క ధర్మా రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



పార్టీ కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొక్క ధర్మా రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో పది సంవత్సరాల కాలంలో పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి ప్రస్తుతం అధికారంలో ఉన్నప్పటి కి గ్రామ అధ్యక్ష పదవి కోసం రెండు వర్గాలు గా ఏర్పడి కార్య కర్తలను అయో మయానికి గురి చేయవద్దని సూచించారు. ఏ ఒక్కరు వ్యక్తి గత నిర్ణయాలు చేయవద్దని కోరారు. తప్పుడు నిర్ణయాలతో పార్టీ ప్రతిష్టను దెబ్బ తీయవద్దని కోరారు. కలిసి కట్టుగా ఉండి కోదాడ నియోజక వర్గ ఎమ్మెల్యే సహకారంతో మండల పార్టీ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి లోకి తీసుకు రావాలని కోరారు. అనంతరం నూతన గ్రామ శాఖ అధ్యక్షులుగా గడ్డం రామి రెడ్డి, ఉపాధ్యక్షులు గా దోసపాటి చిరంజీవి, కార్యదర్శిగా యం డి.ఫరీద్, కోశాధికారిగా బొడ్డు సోమయ్య లు ఎంపిక కాగా సామ పెద వెంకట్ రెడ్డి బొక్క వీరా రెడ్డి, సురకంటి హన్మా రెడ్డి , బొక్క వెంకట్ రెడ్డి, మాజి సర్పన్ వెంకయ్య, సురకంటి నర్సారెడ్డి, నర్సయ్య, వెలుగు వీరన్న, బొక్క యాల్లా రెడ్డి, యేసు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ ఉప కులాల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

**ఏంజెఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు పసునూరి మురళి**



టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

మాదిగ ఉపకులాల జేఏసీ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలకు అతీతంగా, ప్రజా సంఘాలకు అతీతంగా, ఉద్యోగుల, మేధావుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని మాదిగ ఏంజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు పసునూరి మురళి పిలుపునిచ్చారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏం.ఏం.ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మాదిగ ఉప కులాల ఐక్య సధస్సుకి ప్రతి ఉప కులాల వ్యక్తులందరూ ఏకమై, ఒక్కతాటిపై నిలచి పోరాటం చేయవలసింధుగా కోరారు. ఈ కార్యక్రమంలో తూల్ల కుమారస్వామి, జన్ను రాములు, జన్ను నరుసయ్య, వళ్ళందాస్ కుమార్, మారపెల్లి ఎల్లయ్య, డాక్టర్ కొండేటి శ్రీనివాస్, కంజర్ల మహేష్, జక్కీ శ్రీకాంత్, తాటికాయల వివేకానంద, దమ్మన్నపేట యకన్న, జన్ను రాజు, జోగుల సంపత్ లు పాల్గొని, మాట్లాడుతూ.... తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఏబిసిడి వర్గీకరణను వెంటనే అమలుచేయాలని, ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు, హసంపర్తి, కాజీపేట, హన్మకొండ, వరంగల్ మండలాల నుండి వందలాదిగా మాదిగ, ఉప కులాల జాతి బిడ్డలను తరలించిన, నాయకులకు, కార్యకర్తలకు, తరలి వచ్చిన జాతి బిడ్డలకు అందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఐక్యతను నిరంతరం కొనసాగించాలని, అందుకు అందరూ కంకనబద్దులై కలిసి ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## వరంగల్ మాస్టర్ ప్లాన్ రెడీ

(మొదటి పేజీ తరువాయి)..

సంస్థలో వరంగల్, హన్మకొండ జిల్లాల అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఆయా జిల్లాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. నూతన మాస్టర్ ప్లాన్, వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్, భద్రకాళి టెంపుల్ అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, మెగా టెక్స్‌టైల్ పార్క్, మామునూరు ఎయిర్‌పోర్ట్, ఎకో టూరిజం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న వరంగల్ మాస్టర్ ప్లాన్‌ను తమ ప్రభుత్వం కొలిక్కి తీసుకువచ్చిందని తెలిపారు. ఇన్నర్ రింగ్‌రోడ్, ఔటర్ రింగ్‌రోడ్‌కు అవసరమైన భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 41 కిలోమీటర్ల వరంగల్ ఔటర్ రింగ్ రోడ్డును మూడు దశల్లో చేపట్టాలనీ, మొదటి దశలో 20 కిలో మీటర్లు, రెండవ దశలో 11 కిలోమీటర్లు, మూడవ దశలో 9 కిలోమీటర్లు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించినట్టు తెలిపారు. హైదరాబాద్ మినహా రాష్ట్రంలో మరెక్కడా ఎయిర్‌పోర్ట్ లేదనీ, వరంగల్ జిల్లాలో సాధ్యమైనంత త్వరగా ఎయిర్‌పోర్ట్ పనులను ప్రారంభించి, ఏడాదిలోపే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనీ, దీనికి అవసరమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. 382 ఎకరాల్లో విస్తరించి ఉన్న చారిత్రాత్మక భద్రకాళి చెరువులో పూడికను తీయాలనీ, దీనికి సంబంధించిన పనులు బుధవారం నుంచే మొదలు పెట్టాలని చెప్పారు. ఈ చెరువు 40 శాతం గుర్రపుడెక్కతో నిండిపోయిందన్నారు. మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో ఏర్పాటు చేసిన కంపెనీలు తప్పనిసరిగా స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వరంగల్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులను త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య, శాసనసభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కే నాగరాజు,